Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 155 పేజీలు (Pages): 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శుక్రవారం, 26 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశాం : ప్రధాని మోదీ



**లక్నో:** ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు ఆయన గోమ్తీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'కోట్లాది మందిని పేదరికం నుంచి విముక్తి చేశాం. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు చేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాం లోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుంది. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయి. మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసింది. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు.

## వాజ్‌పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే స్ఫూర్తి : చంద్రబాబు

### - మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు - జై భారత్, జై తెలుగు తల్లి అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రతీ రోజూ ఓ మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రయత్నిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతిలో అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను నిర్వహించుకోవటం సంతోషంగా ఉంది ప్రపంచం అంతా గుర్తించేలా అమరావతిని తీర్చిదిద్దటమే మా ధ్యేయం. స్ఫూర్తిదాత వాజ్ పేయి స్మృతి వనాన్ని అమరావతిలో నిర్మించడానికి ఇక్కడి రైతుల త్యాగమే స్ఫూర్తి. చరిత్ర గుర్తించే విధంగా అటల్ బిహారీ వాజ్ పేయికి ఘనమైన నివాళి ఇవ్వాలనే స్మృతి వనం నిర్మిస్తున్నాం. అటల్ మోదీ సుపరిపాలనా యాత్ర బీజేపీ ప్రారంభించింది. 26 జిల్లా కేంద్రాల్లో అటల్ విగ్రహాలను ప్రతిష్టించేలా కూటమి సంయుక్తంగా పని చేసింది. అమరావతిలో వాజ్ పేయి విగ్రహంతో పాటు ఆయన చరిత్ర, సుపరిపాలనను ప్రజలకు తెలిసేలా స్మృతివనం ఏర్పాటు చేస్తున్నాం. సుపరిపాలన దివస్‌గా అటల్ జీ జన్మదినాన్ని నిర్వహించుకుంటున్నాం. తెలుగు నేలలో అలాంటి స్ఫూర్తి ఇచ్చే నేత ఎన్టీఆర్. వీరంతా చరిత్రను తిరగరాసిన నేతలు. నేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రేసతర పార్టీలను ఏకం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. వాజ్ పేయి ఎన్టీఆర్ మధ్య సుదీర్ఘ అనుబంధం ఉంది. జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీని ఏర్పాటు చేసిన ప్రయాణం కూడా అత్యంత కీలకం. మంచి వక్త, కవిగా, ప్రజాహృదయ నేతగా అటల్ బిహారీ వాజ్ పేయి దేశ మౌలిక సదుపాయాలకు బలమైన పునాది వేశారు. వాజ్ పేయి ప్రతిపాదించిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారిని మొట్టమొదట తడ –చెన్నైల మధ్యే ప్రారంభించాం. నాలెడ్జి ఎకానమీకి వెన్నెముక టెలికామ్ సెక్టార్‌ను డీరెగ్యులేషన్ ప్రారంభించి ప్రగతికి పునాది వేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ 4జీ రివల్యూషన్‌తో ముందుకు దూసుకెళుతున్నారు. పీపీపీ విధానంలో దేశాభివృద్ధికి బీజం వేసి ఆచరణలో పెట్టి ఇప్పుడు అగ్రస్థానానికి తీసుకెళ్తున్నాం. ఓపెన్ స్కై పాలసీ, నగరాల మధ్య రహదారులు లాంటి వివిధ సంస్కరణలు దేశ ప్రగతికి కీలక బిందువుగా నిలిచాయి. దేశాన్ని అణుశక్తిగా మార్చి ప్రపంచానికి భారతీయుల సత్తా చాటిన ధీశాలి అప్పటి ప్రధాని వాజ్ పేయి. అప్పటి కార్గిల్ యుద్ధంలో వాజ్ పేయి, ఇప్పుడు సింధూర్‌లో ప్రధాని మోదీ భారత్ వైపు ఎవరైనా చూస్తే తగిన బుద్ధి చెబుతామని చాటారు. మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, దార్శనిక నేత వాజ్ పేయి ఇద్దరూ దేశం కోసం పని చేసిన నేతలు. దేశం మెచ్చిన నేతగా మాజీ ప్రధాని వాజ్ పేయి చిరస్మరణీయులు. అందుకే ఆయన స్మారకాన్ని అమరావతిలో ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎన్టీఆర్ లాంటి నేతల్ని కూడా గుర్తుంచుకునేలా అమరావతిలో స్మారకాన్ని ఏర్పాటు చేస్తాం. 11 స్థానంలో ఉన్న భారత్ ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలతో అగ్రస్థానానికి చేరుకోబోతోంది. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానానికి వస్తుంది. దేశాన్ని శిఖరాగ్రంలో నిలిపే శక్తి ప్రధాని మోదీకి ఉంది. అమరావతిలో రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. రాజధాని నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గేరు మార్చి పనుల్ని వేగవంతం చేస్తాం. నాడు ప్రధాని హోదాలో హైటెక్ సిటీకి అటల్ శంకుస్థాపన చేశారు. ఇప్పుడు అమరావతిలో క్వాంటం వ్యాలీని నిర్మిస్తున్నాం. అప్పుడు ఐటీ స్పీడు, ఇప్పుడు క్వాంటం జోరు. హైవేలు, పరిశ్రమలు, ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోంది. గత పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉంది. ఇప్పుడు కోలుకుని అభివృద్ధి ప్రయాణం మొదలు పెట్టింది. పీపీపీ ద్వారా మెడికల్ కాలేజీలు నిర్మించేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు మోకాలడ్డుతున్నారు. మెరుగ్గా ప్రాజెక్టు నిర్మితం కావాలంటే పీపీపీ ద్వారానే వేగంగా జరుగుతుంది. గత 30 ఏళ్లుగా ఇదే నిరూపితం అయింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే మెడికల్ కాలేజీల నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఆర్థిక మద్దతు కూడా ఇస్తున్నాం. పీపీపీ అంటే ప్రైవేటు కాదు ప్రభుత్వ ఆస్తే. దానిని నిర్వహించి తిరిగి ప్రభుత్వానికే అప్పగిస్తారు. కాలేజీలు కడితే జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు... అలాంటి వ్యక్తుల నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. వాజ్ పేయిలాంటి ఉన్నత నాయకులతో రాజకీయం చేసి.. ఇప్పుడు చిల్లర వ్యక్తులతో రాజకీయం చేయటం సిగ్గు అనిపిస్తోంది. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ అభివృద్ధి యాత్ర అగదు. సంపద ఆరోగ్యం, ఆనందం ప్రజలకు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, గతంలో వాజ్ పేయి ఇప్పుడు నరేంద్ర మోది స్ఫూర్తిని ఇస్తున్నారు.

## సిమ్ కార్డులతో భారీ సైబర్ మోసం.. వెలుగులోకి సంచలన విషయాలు

**అమరావతి, (రాజధాని వార్తలు):** అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న భారీ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. కంబోడియాను కేంద్రంగా చేసుకుని భారత్‌లోని పలు రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను గుర్తించి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 1400 సిమ్ కార్డులను సీఐడీ అధికారులు సీజ్ చేశారు.

**కంబోడియా నుంచి సైబర్ మోసాలు**

సీఐడీ అధికారుల ప్రాథమిక విచారణలో బయటపడిన వివరాల ప్రకారం.. ఈ సైబర్ క్రైమ్ ముఠా కంబోడియా దేశం నుంచి ఆప రేట్ చేస్తూ.. భారత్‌లోని విశాఖపట్నం, పశ్చిమ్ బెంగాల్, ఒడిశాల్లోని ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతోంది. ముఖ్యంగా సిమ్ బాక్స్‌లను ఉపయోగించి ఫేక్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు.

**ఆపరేషన్ జరిగింది ఇలా..**

ఈ భారీ నెట్‌వర్క్‌ను ఛేధించడంలో డైరెక్టరేట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కీలక పాత్ర పోషించింది. టెలికాం శాఖ నుంచి వచ్చిన సాంకేతిక సమాచారం, అనుమానాస్పద కాల్ ట్రాఫిక్ ఆధారంగా ఏపీ సీఐడీ సమగ్ర దర్యాప్తు చేపట్టింది. దీంతో సిమ్ బాక్స్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గుట్టు బయటపడింది.

**వియత్నాం యువకుడు అరెస్ట్**

ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న వియత్నాం దేశానికి చెందిన హెూ హుడే అనే యువకుడిని బెంగాల్‌లో అరెస్ట్ చేశారు పోలీసులు. ఆయనే భారత్‌లో సైబర్ క్రైమ్ కార్యకలాపాలకు సంబంధించిన సిమ్ బాక్స్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు నుంచి పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు, సాంకేతిక పరికరాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అనంతరం నిందితుడిని విచారించారు. ఈ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతర్జాతీయ ముఠాతో అతడికి ఉన్న సంబంధాలపై కీలక సమాచారం బయట పడిన్నట్లు తెలుస్తోంది.




**1400 సిమ్ కార్డుల స్వాధీనం**

ఈ ఆపరేషన్‌లో భాగంగా సైబర్ క్రైమ్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్ కార్డులను సీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సిమ్‌లను సిమ్ బాక్స్‌ల్లో అమర్చి విదేశాల నుంచి వచ్చే కాల్స్‌ను లోకల్ కాల్స్‌గా మార్చి బాధితులను మోసం చేస్తున్నట్లు గుర్తించారు. బ్యాంక్ అధికారులు, పోలీసుల పేరుతో ప్రజలను భయపెట్టి నిందితులు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇది అత్యంత ప్రమాదకరమైన సైబర్ మోసం అని పోలీసులు చెబుతున్నారు.

## నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ - దేశవ్యాప్తంగా ప్రకృతి, సమాజ పరిరక్షణకు అంకితమైన జాతీయ ఉద్యమం

### - ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మన్‌గా అంబటి నవ కుమార్ నియామకం

**అమరావతి, (రాజధాని వార్తలు):** దేశంలోని పర్యావరణ, సామాజిక సంక్షేమ రంగాల్లో సూక్ష్మ అవగాహన, నిరంతర కార్యాచరణతో ప్రత్యేక గుర్తింపును సంపాదించిన జాతీయ సంస్థ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్. ప్రకృతి పరిరక్షణ అనేది కేవలం ఉద్యమం మాత్రమే కాదుఅది భవిష్యత్ తరాల బాధ్యత అన్న దృక్పథంతో ఈ కౌన్సిల్ దేశవ్యాప్తంగా పని చేస్తోంది. అడవుల సంరక్షణ, నీటి వనరుల రక్షణ, స్వచ్ఛత, వాతావరణ మార్పులపై అవగాహన, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, యువత సాధికారతఇవన్నీ కౌన్సిల్ ప్రధాన కార్యాచరణ రంగాలు. ఈ కీలక సమయంలో, ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రాహుల్ త్రివేది చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మ న్‌గా అంబటి నవకుమార్‌కి నియామక పత్రాలు అందజేయబ డటం జరిగింది. ఈ నియామకం మూడేళ్ల కాలపరిమితితో జరిగి నది. రాష్ట్ర స్థాయిలో బలమైన ప్రణాళికలు అమలు చేయడానికి ఇది సముచిత వ్యవధి.

**నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ - లక్ష్యాలు & కార్యాచరణ**

పర్యావరణ పరిరక్షణ: అడవుల పునరుద్ధరణ, వన్యప్రాణి సంరక్షణ, నీటి వనరుల కాపాడుట. సస్టెయినబుల్ డెవలప్మెంట్: పర్యావరణానికి హాని లేకుండా అభివృద్ధి నమూనాలు. సామాజిక సంక్షేమం: గ్రామీణ ఆరోగ్యం, విద్య, మహిళా – యువత సాధికారత. ప్రజా అవగాహన: పర్యావరణ చట్టాలు, పౌర బాధ్యతలపై నిరంతర ప్రచారం. జాతీయ–రాష్ట్ర సమన్వయం: కేంద్ర, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల అనుసంధానం





**అంబటి నవ కుమార్ - ఈ బాధ్యతకు సరైన నాయకత్వం**

సమాజంతో నేరుగా మమేకమయ్యే స్వభావం, పాలనా అనుభవం, స్పష్టమైన దృష్టిఇవన్నీ కలసి అంబటి నవకుమార్‌ని ఈ బాధ్యతకు అనువైన నాయకుడిగా నిలబెడుతున్నాయి. ప్రజాసేవలో ఆయనకు ఉన్న నిబద్ధత, సమస్యలను మూలానికి వెళ్లి అర్థం చేసుకునే తీరు, పరిష్కారాలను కార్యాచరణలోకి తీసుకెళ్లే సామర్థ్యం. ఇవి ఆంధ్రప్రదేశ్‌లో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కార్యకలాపాలకు కొత్త శక్తినిస్తాయి. నవ కుమార్ దృష్టి – ఆంధ్రప్రదేశ్‌కు కార్యాచరణ రోడ్ మ్యాప్. గ్రామీణ కేంద్రిత పర్యావరణ కార్యక్రమాలు: నీటి సంరక్షణ, చెట్ల నాటకం, మట్టి ఆరోగ్యం. విద్య–పర్యావరణ అనుసంధానం: పాఠశాలలు, కళాశాలల్లో గ్రీన్ క్లబ్స్, అవగాహన శిబిరాలు. యువత & మహిళల భాగస్వామ్యం: స్వచ్ఛంద సేవలో స్థానిక నాయకత్వాన్ని పెంపొందించడం. ప్రాంతీయ సమస్యలకు స్థానిక పరిష్కారాలు: ప్రతి జిల్లాకు అనుగుణంగా ప్రణాళికలు. పారదర్శకత & ఫలితాల కార్యక్రమాల ప్రభావాన్ని కొలిచే వ్యవస్థ. నవ కుమార్ నాయకత్వంలో ప్రకృతి పరిరక్షణ–ప్రజా సంక్షేమం ఒకటిగా సాగే విధంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు అమలయ్యే అవకాశం ఉంది. ఇది కేవలం పదవి కాదుబాధ్యత. ఆ బాధ్యతను కార్యాచరణగా మార్చే సంకల్పం ఈ నియామకంతో స్పష్టంగా కనిపిస్తోంది. నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ వంటి జాతీయ సంస్థల్లో సరైన నాయకత్వం ఉంటే, అది విధానాలకే కాదు ప్రజల ఆలోచనలకూ మార్పు తీసుకువస్తుంది. ఆంధ్రప్రదేశ్ శాఖ చైర్మన్‌గా అంబటి నవ కుమార్ నియామకం రాష్ట్రంలో పర్యావరణ–సామాజిక ఉద్యమాలకు ఒక నిర్దిష్ట దిశ, స్థిరత్వంనిచ్చే ఘట్టం. రాబోయే మూడేళ్లలో ఆయన నాయకత్వంలో రాష్ట్రం గ్రీన్, గ్లోబల్, గుడ్ గవర్నెన్స్ వైపు మరింత ముందుకు సాగాలని ఆశిద్దాం.

# ఘనంగా డెకరేటర్స్ ఆత్మీయ సమ్మేళనం



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కోకినాడ జిల్లా డెకరేటర్స్ అండ్ ఫంక్షన్ మెటీరియల్ సప్లయర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత కాకినాడ మరియు జిల్లా అధ్యక్షులు ప్రెసిడెంట్ సిరి శ్రీనివాస్ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి మీ సమ్మేళనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఖాతాదారులకు సకాలంలో సేవలు అందించడమే కాక వారి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అంకిత భావంతో పనిచేయడం తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తామని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సభ్యులు ప్రతిరోజు తమ కార్య కలాపాలను నిర్వహించడం పరిపాటని అందులో ఖాతాదారుల కు అవసరమైన సలహాలిస్తూ వారి కార్యక్రమాలను అనుకున్న రీతిలో జయప్రదం అయ్యేలాగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వస్తున్న మార్పులను అనుగుణంగా డెకరేటర్స్ మరియు ఫంక్షన్ మెటీరియల్స్ అధినేతలం దరూ వాటిని అందుపుచ్చుకొని ఆచరణలో పెట్టడం ద్వారా ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందించిన వారు అవుతామని శ్రీనివాస్ అన్నారు. పౌర సమాజానికి మన సేవలు నిత్యము అవసరమంటాయని అందుకు ఏర్పాట్లు చేసుకోవలసిన అవసరం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో ఈవెంట్స్ పేరిట కొత్త ట్రెండు మొదలైందని వారితో కూడా సమన్వయం చేసుకుంటూ వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని సిరి శ్రీనివాస్ అన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి సంఘం తరపున తప్పక కృషి చేయడం జరుగుతుందన్నారు. తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయమై ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి మేలు జరిగే లాగా సహకరిస్తామని శ్రీనివాస్ అన్నారు .ప్రతినిత్యము అనేక కష్ట నష్టాలు మధ్య తమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. సిరి శ్రీనివాస్ ను జిల్లా నలుమూలాల నుండి వచ్చిన సభ్యులు ఘనంగా సత్కరించారు సెక్రెటరీ గారపాటి శివ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారని అందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళన సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# విశాఖలో నేషనల్ కంజూమర్ డే వేడుకలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నేషనల్ కంజూమర్ డే సందర్భంగా విశాఖపట్నం సింధూర గెస్ట్ హౌస్‌లో కంజూమర్ డే వేడుకలను నేషనల్ వైస్ చైర్మన్ డా. డాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో డా. దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మనిషికి, కుటుంబానికి కంజూమర్ రైట్స్ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది మనం ఎన్నో వస్తువులు కొంటూ ఉన్నాము, కానీ వాటిలో నాణ్యత లోపించడం, కొన్ని చోట్ల ఎంఆర్‌పి రేట్ కంటే ఎక్కువ రేటుకు అమ్మడం జరుగుతోంది. ఇలాంటి మోసాలకు గురైన వినియోగదారులు కంజూమర్ కోర్టును ఆశ్రయిస్తే, ఎటువంటి ఖర్చు లేకుండా మీకు జరిగిన నష్టాన్ని, చెల్లించిన సొమ్మును తిరిగి పొందవచ్చు అని తెలియజేశారు. అలాగే ఈ సమయంలో నేషనల్ మెడికల్ ఛైర్మన్ పి.ప్రసాద్ మాట్లాడుతూ మెడికల్‌కు గాని ఫార్మసీ ద్వారా కానీ ఏ విధమైన అన్యాయం (మోసం) జరిగిన మా దృష్టికి తీసుకువచ్చినచో ఎన్‌సిఆర్‌సి ద్వారా మీకు ఉచితంగా న్యాయం అందించడానికే ఈ సంస్థ పని చేస్తుంది అని తెలియజేస్తూ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. సుబ్రహ్మణ్యం (కార్డియాలజిస్ట్), అలాగే ప్రముఖ న్యాయవాదులు రాజారావు, జీవన్ అదేవిధంగా యువజన నాయకులు స్వరూప్ ముస్లిం యువజన నాయకులు అమీర్, యువజన నాయకులు దాడి లక్ష్మణ్ కుమార్ వెంకటేష్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అలాగే మహిళలకు, పురుషులకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అతిథులను పూలమాలలు మరియు శాలువాలతో సత్కరించడం జరిగింది. మీకు ఏమైనా అన్యాయం గానీ మోసాలు గానీ జరిగుంటే ఈ నంబర్‌కి సంప్రదించండి : 9848311566.

# స్టోన్ హౌస్ పేట నారాయణ పాఠశాలలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు - అలరించిన విద్యార్థుల వేషధారణలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా క్రిస్మస్ శోభతో కళకళలాడింది. క్రిస్మస్ తాత (సాంటా క్లాజ్) వేషధారణలో విద్యార్థులు పాల్గొని ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెంచల ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, సేవా భావాలకు ప్రతీక అని, పిల్లల్లో సానుకూల దృక్పథం, సహచర్యం, సేవా మనసు పెంపొందేలా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థులు క్రిస్మస్ జననకథను నాటకరూపంలో ప్రదర్శించి, వివిధ వేషధారణలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇటీవల ఇందుకూరుపేట మండలంలోని ఆరో మైలు వద్ద వరుసగా ప్రమాదాలు చోటు చేసుకోవడంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకొళ్ల పవన్ రెడ్డి బుధవారం అన్నారు. కొన్ని టెక్నికల్ ఇబ్బందుల వల్ల ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం అయినట్లు ఆయన చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తొలిదశలోనే సమస్యను గుర్తించారన్నారు. చాలా కష్టతరమైన రోడ్డును సాధించగలిగారని, త్వరలోనే టెండర్లు పిలిచి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్య డైవర్షన్ మరియు లైటింగ్ కోసం సొంత నిధులతో ప్రొటెక్షన్ బారికేడ్లు ఏర్పాటు చేయించారని, అయితే ఇటీవల వర్షాలు, వరద వల్ల బారికేడ్లు దెబ్బతిన్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జికి పడిన రంధ్రం, డైవర్షన్ రోడ్‌కు ఏ ఎన్ని నెలలు పట్టిందో అప్పుడు పని చేసినవారే ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అదృష్టవశాత్తు ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. బ్రిడ్జి పనులు ప్రారంభించే వరకు సరైన భద్రత ప్రమాణాలు పాటించాలని బుధవారం పరిశీలనకు వచ్చిన ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు, పోలీసు శాఖ వారిని కోరామని ఆయన చెప్పారు.

# మరిడమ్మ హుండీల ఆదాయం రూ. 7.73 లక్షలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణ గ్రామ దేవత అయిన శ్రీ మరి డమ్మ అమ్మవారి ఆలయానికి గడచిన నాలుగు నెలల ఆదాయంగా రూ. 7,73,700 వచ్చింది. ఈ మేరకు ఆలయంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారిణి కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆగస్టు 25వ తేదీ నుండి డిసెంబర్ 24వ తేదీ వరకు అమ్మవారి హుండీలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చింతపల్లి శ్రీ హర్ష, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల సమక్షంలో హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. 120 రోజులకు గాను హుండీ ఆదాయంగా రూ. 7,12,966 లు, అన్నదానానికి గానూ రూ. 60,734 లు వెరసి రూ. 7,73,770 ఆదాయం వచ్చినట్టు ఆలయ అధికారిని విజయలక్ష్మి చెప్పారు. ఈ ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో ఇంకా గ్రామస్తులు, భక్తులు, భక్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వీఆర్ఓ తదితరులు పాల్గొని సేవలనందించారు.

# కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హామీ నెరవేర్చండి

## - కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
## - సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
## - కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
## - వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పలు వినతులు
## - రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం



**అమరావతి, (రాజధాని వార్తలు):** వ్యవసాయం-అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం-2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు.

**ఉత్తమ విధానాలతో వృద్ధి సాధించాం**

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయం-అనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి...ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

**వ్యవసాయాభివృద్ధికి సహకరించాలంటూ చేసిన వినతులివే..**

అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి ఈ మేరకు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అగ్రికల్చర్ యూనివర్శిటితో సహా సీఎం సమర్పించిన వినతి పత్రంలో అంశాలివే...

పీఎం ఆర్కేవీవై-పీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి. అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి. కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి. పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 2025%-%26 నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం. ప్రకృతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి. పీఎం-ప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి. ఎన్‌ఎంఎన్‌ఎఫ్ 2026-27 సంవత్సరానికి 10,000 సహజ సాగు క్లస్టర్లకు అనుమతి ఇవ్వాలి. 2025-26లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి. విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి. పులికాట్ సరస్సు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చాలి. ఆపరేషన్ గ్రీన్స్ కింద ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.19.05 కోట్ల నిధుల విడుదల చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు అనుమతులివ్వాలి. ఎన్ఐఎఫ్‌టీఈఎం ప్రాంతీయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి. రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటుకు అనుమతివ్వాలి. ఎన్‌ఎఫ్‌డీబీ అమరావతికి తరలించాలి. పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి. అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలి.

# వైయస్ జగన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ విజేత వైజాగ్ టీం

## - విజేత టీంకు రూ.25 వేల నగదు, ట్రోఫీ బహుకరణ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వైఎస్ జగన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ ఓటోర్నమెంట్ పోటీలలో వైజాగ్ జట్టు విజేతగా నిలిచింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏ.వేమవరంలో విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జిల్లెళ్ళ రమేష్ ఆధ్వర్యంలో 21, 22, 23 తేదీలలో వైఎస్ జగన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 32 జట్లు పాల్గొని హొరాహొరీగా తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో వైజాగ్ జుట్టు, మాగంటి జట్టులు పోటీపడ్డాయి. హొరాహొరీగా జరిగిన ఈ పోటీ లలో వైజాగ్ జట్టు విజేతగా నిలిచింది. రెండవ స్థానంలో మాగంటి జుట్టు నిలిచింది. గెలుపొందిన వైజాగ్ టీంకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు చేతుల మీదగా మొదటి బహుమతిగా రూ. 25 వేల రూపాయల చెక్కు, ట్రోఫీ బహుకరించారు. రెండవ బహుమతిగా రూ.15 వేల రూపాయల చెక్కు, ట్రోఫీని మాజీ ఎంపీ చింత అనురాధ చేతుల మీదుగా అందజేశారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు అనురాధ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జిల్లెళ్ళ రమేష్‌ను నాయకులు, గ్రామ పెద్దల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు తొరం గౌతమ్, నక్క చంద్రశేఖర్, వంటేద్దు వెంకనాయుడు, కుడిపూడి భరత్ భూషణ్, చీకట్ల కిషోర్, చేట్ల రామారావు, చిత్రపు జయరాజు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన నాయకులు, అత్యధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖలో వాకర్స్ ఇంటర్నేషనల్ 34వ కన్వెన్షన్






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్‌కు 2025 సం.లో చేసిన మెడికల్ క్యాంప్స్, సర్వీస్ యాక్టివిటీస్, 40 రోజులు మే నెలలో మజ్జిగ పంపిణీ, ఈ సేవలను గుర్తించి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు కిలారి శ్రీనివాసులు నాయుడుకి బెస్ట్ క్లబ్ అవార్డు మరియు క్యాష్ అవార్డు చెక్ ఇచ్చారు. బెస్ట్ కో ఆర్డినేటర్ అవార్డు నలుబోలు బలరామయ్య నాయుడుకు ఇచ్చినారు. కిలారి శ్రీనివాసులు నాయుడు, జి నారాయణరెడ్డి, మాగంటి ప్రసాద్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి ఆర్ సి, ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, బెల్లం చెంచయ్య, కాగోళ్ళు శివయ్య, ఇనుకొండ సోను, ఎస్కే నసీర్ అహ్మద్, బిరదవోలు రామ మోహనరెడ్డి, కె వి ఎన్ వి ప్రసాద్, సితారి రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే జీసస్ చిత్రాలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థినిలుచే ఇంద్రజ పెంచలమ్మ, గౌరీ ప్రియ అట్టలతో కత్తిరించిన జీసస్ చిత్రాన్ని ఫోటో ఫ్రేమ్‌లాగా తయారు చేయించి ఆ ఫోటోకు సోమ పద్మ రత్నం పర్యవేక్షణలో రంగులు వేయించడం జరిగింది. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు సోమాపద్మా రత్నం.

# తమ హక్కులపై వినియోగదారులకు అవగాహన అవసరం

**- కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తప్పనిసరిగా పొందాలి - ప్రశ్నించడంతోనే అధిక ధరలు, కల్తీ ఆహారాలు, తూకాల్లో మోసాలకు చెక్ - సేవల్లో లోపం జరిగితే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలి : జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు - జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు**








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నేటి ఆధునిక, సాంకేతిక యుగంలో వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవానికి "డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం" అనే ఇతివృత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న డిజిటల్ కొనుగోళ్ల లో వినియోగదారులు మోసపోకుండా ఉండటమే కాకుండా తమ హక్కుల గురించి గుర్తెరగాలన్నారు. అధిక ధరలు, నాణ్యత, కల్తీలు, వస్తు సేవల్లో లోపం మొదలైన అంశాలను వినియోగదారులందరూ ప్రశ్నిస్తేనే ఇలాంటివి తిరిగి జరగకుండే ఉండే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారులకు సేవాలోపం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చుననే అవగాహన ముఖ్యమన్నారు. ఒక్క రూపాయి నుంచి ఎంత పెద్దమొత్తంలో కొనుగోలు చేసినా బిల్లులు తప్పనిసరిగా పొందాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నప్పటికీ, సమాజంలో సరైన అవగాహనతోనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చున న్నారు. డిజిటల్ విధానంలో ఈ-జాగృతి పోర్టల్లో వినియోగదారులు తమకు జరిగిన సేవాలోపాన్ని నమోదుచేసి న్యాయసహాయం సులభంగా పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్, అధికారులు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ లీలారాణి, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు ప్రశాంతి, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తునికలు కొలతలు శాఖ డిప్యూటీ కొంట్రోలర్ ఐజాక్, ఆర్టివో బషీర్, డిఎంఅండ్ హెచ్ఓ సుజాత, ఎఎసివోలు సి. లక్ష్మీ నారాయణరెడ్డి, ఐ.పుల్లయ్య, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమణారెడ్డి, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు శాంతి మార్గాన్ని అందరూ ఆచరించాలి - ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వి.బి.ఆర్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక వావిలేటిపాడు నారాయణ సిబిఎస్ఈ స్కూల్లో బుధవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంటా క్లాజ్ క్రిస్మస్ తాత, మేరీ మాత వేషధారణలతో అలరించారు. ఈ ప్రీ క్రిస్మస్ వేడుకల్లో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వి బి ఆర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మించిన పవిత్రమైన రోజు క్రిస్మస్ అని ఆయన చూపిన ప్రేమ, త్యాగం, క్షమ అనే విలువలను మీ జీవితంలో పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముళ్ళపూడి రాజేశ్వరి, క్లస్టర్ ప్రిన్సిపాల్ కాంతి, డీన్ వెంకటేష్, ఏవో మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలిసారి ట్రాకియల్-వై ఎయిర్‌వే స్టెంటింగ్ విజయవంతం మెటాస్టాటిక్ థైమోమాతో బాధపడుతున్న రోగికి కీలక శ్వాస మార్గ పునరుద్ధరణ : డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ రంగంలో ఒక ముఖ్యమైన వైద్య విజయాన్ని సాధించారు. తీవ్రమైన ఎయిర్‌వే అడ్డంకితో బాధపడుతున్న మెటాస్టాటిక్ థైమోమా రోగికి ట్రాకియల్-వై సెల్ఫ్ ఎక్స్‌పాండింగ్ మెటాలిక్ ఎయిర్‌వే స్టెంట్ను విజయవంతంగా అమర్చారు. ఈ ప్రక్రియ నెల్లూరు జిల్లాలో తొలిసారిగా నిర్వహించబడింది. 55 సంవత్సరాల పురుష రోగికి ఛాతీ మధ్యభాగంలో (మీడియాస్టినం) సుమారు 8×8×8 సెం. మీ. పరిమాణంలో పెద్ద ట్యూమర్ ఉన్నట్లు PET-CT స్కాన్ ద్వారా నిర్ధారణ అయింది. ఈ ట్యూమర్ అధిక మెటబాలిక్ కార్యకలాపంతో పాటు, కణజాల విఛిన్నం మరియు కాల్షిఫికేషన్ లక్షణాలను చూపించింది. అదేవిధంగా, గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ముఖ్యమైన రక్తనాళమైన సుపీరియర్ వెనా కావాను భాగంగా చుట్టుముట్టి నొక్కివేస్తున్నట్లు గుర్తించారు. ట్యూమర్ ఛాతీ మధ్యరేఖను దాటి విస్తరించి, శ్వాసనాళం (ట్రాకియా) మరియు ఆహారనాళంపై ఒత్తిడి కలిగించడంతో పాటు, కుడి ఊపిరితిత్తి పైభాగంలోకి చొచ్చుకుపోయింది. దీని వల్ల రోగిలో క్రమంగా పెరుగుతున్న శ్వాసకోశ ఇబ్బందులు కనిపించాయి. మెటాస్టాటిక్ థైమోమా నిర్ధారణ అనంతరం రోగికి కీమోథెరపీ మరియు రేడియోథెరపీ సూచించారు. అయితే రేడియోథెరపీ ప్రణాళిక సమయంలో, తీవ్రమైన శ్వాస ఇబ్బందుల కారణంగా రోగి సరిగా పడుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆంకాలజీ బృందం ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా.కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి అభిప్రాయాన్ని కోరింది. బ్రాంకోస్కోపీ పరీక్షలో, ట్యూమర్ శ్వాసనాళంలోకి చొచ్చుకుపోయి దాదాపు 80 శాతం వరకు ట్రాకియల్ లూమెన్ సంకుచితం చేసినట్లు, అలాగే కుడి ప్రధాన బ్రాంకస్‌పై గణనీయమైన ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితి రోగిని తక్షణ శ్వాస వైఫల్య ప్రమాదంలోకి నెట్టింది. ఈ క్లిష్ట పరిస్థితిలో, ఆధునిక బ్రాంకోస్కోపిక్ పద్ధతిలో ట్రాకియల్-వై సెల్ఫ్ ఎక్స్‌పాండింగ్ మెటాలిక్ స్టెంట్ను అమర్చడం ద్వారా ట్రాకియా మరియు రెండు ప్రధాన బ్రాంకస్‌లలో గాలి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. స్టెంట్ అమరిక అనంతరం రోగి శ్వాస స్థిరపడింది, తద్వారా తదుపరి ఆంకాలజీ చికిత్సలు కొనసాగించడానికి వీలు కలిగింది. ఈ ప్రక్రియ ద్వారా ట్రాకియా మరియు ద్విపాక్షిక ప్రధాన బ్రాంకస్‌లను కలుపుతూ ఒక స్థిరమైన శ్వాస మార్గ నిర్మాణం సాధ్యమైంది. ప్రస్తుతం రోగి వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని, అతనికి కీమోథెరపీ మరియు రేడియోథెరపీ చికిత్సలు ప్రణాళికలో ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్, నెల్లూరు డా.కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, "క్లిష్టమైన ఎయిర్‌వే అడ్డంకులు ఉన్న రోగులకు కూడా ఇప్పుడు నెల్లూరు జిల్లాలోనే అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ తరహా విధానాల కోసం పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గింది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్, నెల్లూరు డాక్టర్స్ బృందం, డాక్టర్ రంగరామన్ మెడికల్ ఆంకలజిస్ట్, డాక్టర్ గౌతమ్ క్రిటికల్ కేర్ ఇంటెన్సివిస్ట్ మరియు సెంటర్ హెడ్ జి. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్నమ్మఘాటి పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు

## - ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కాకినాడ నగరంలోని అన్నమ్మఘాటి పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన అన్నమ్మఘాటి పార్కును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులోని ప్రస్తుత సదుపాయాలు, మౌలిక వసతుల స్థితిగతులను పరిశీలించారు. స్థానిక నాయకులు భద్రం మాస్టర్ పార్కులో అవసరమైన మౌలిక సదుపాయాల వివరాలను ఇన్‌చార్జ్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా పార్కులో త్రాగునీటి కుళాయిల ఏర్పాటు, టాయిలెట్ సౌకర్యాలు, జిమ్‌కు సంబంధించిన పరికరాల మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి తదితర అంశాలను కమిషనర్‌కు వివరించారు. అలాగే పార్కులో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, అన్నమ్మఘాటి పార్కు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అనుకూలంగా పార్కులో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్.ఈ. పి.వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ ఆదినారాయణ, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీ నారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పంపిణి చేసిన దాట్ల సుబ్బరాజు



**తాళ్ళరేవు, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో జార్జిపేట, నీలపల్లి, ఉప్పంగల గ్రామ పంచాయతీల్లో పియం ఉజ్వల పథకం ద్వారా మంజూరు చేయబడిన ఉచిత గ్యాస్ కనెక్షన్ లు సిలెండర్, పొయ్యి, రెగ్యులేటర్, ట్యూబ్‌లను ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు జార్జిపేట పంచాయతీలో ప్రారంభించారు. ఈ సం దర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత అభివృద్ధి మరియు సంక్షేమం ప్రధాన మంత్రి మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదలతో డబుల్ ఇంజన్ సర్కార్ పరుగులు పెడుతుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకట రమణ, సర్పంచ్‌లు గుత్తుల సత్యవేణి సూరిబాబు, చిట్టూరి నాగమణి కళ్కిమూర్తి, యంపిటిసి సూరిబాబు, గ్రామ కమిటీ కూనపురెడ్డి కామేశ్వర రావు, వస్కా రెడ్డి, భాస్కరరాజు, జక్కల ప్రసాద్, నాని, కడలి శ్రీను, గంటా గోపి, వీరబాబు, సువర్ణ, మహాలక్ష్మి,పలివెల రమణ డీలర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక అధికారి పరిశీలన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో ప్రత్యేక అధికారి డి శ్రీకాంత్ బాబు పదవ తరగతి వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి యాక్షన్ ప్లాన్, స్లిప్ టెస్టుల నిర్వహణ, మార్నింగ్ క్లాసులు, అలాగే లీప్ యాప్‌లో మార్పులు నమోదు చేసే విధానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా సమర్థవంతంగా పనిచేస్తూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిజె శేషసాయి, ఎవిల్వి కుమారి, యు నాగమణి, ఎస్ రామలక్ష్మి, రాజవరహాలు, కాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బిహార్‌లో నితీశ్ నైతిక దుర్మార్గం

ఒక ముఖ్యమంత్రి అలా ప్రవర్తించవచ్చునా? బిహార్‌లో పది రోజుల క్రితం ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తన విధి నిర్వర్తిస్తూ అనూహ్యంగా అనుచిత రీతిలో వ్యవహరించడం పూర్తిగా ఆక్షేపణీయం. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో కొత్త ఆయుష్ (ఆయుర్వేద, హోమియోపతి, యునాని) వైద్యులకు నియామక లేఖల పంపిణీ కార్యక్రమమది. కొత్తగా నియమితురాలైన ఒక ముస్లిం మహిళా ఆయుష్ డాక్టర్‌కు అపాయింట్‌మెంట్ లెటర్ అందజేస్తూ నితీశ్ మహాశయుడు ఆమె ధరించిన హిజాబ్‌ను పట్టుకుని 'ఇదేమిటి?' అని అడుగుతూ లాగివేశారు! ముఖ్యమంత్రి వెనుక నిలుచున్న ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ముఖ్యమంత్రి ఆ అనుచిత చర్యకు పాల్పడకుండా నివారించడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అక్కడే ఉన్న ఆరోగ్యమంత్రి మంగళ్ పాండేతో పాటు మరొక ఉన్నతాధికారి సైతం ముఖ్యమంత్రి వింత ప్రవర్తనను వారించకుండా నవ్వుతూ చూస్తుండిపోయారు. ముఖ్యమంత్రి నితీశ్ బహిరంగంగా పాల్పడిన ఆ చెడ్డ పని న్యాయస్థానం శిక్షింపదగిన నేరం. మామూలు నేరానికి మించిన అపరాధమది. ఆ మహిళా డాక్టర్ వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక సమగ్రత, గౌరవంపై దాడి అది (స్త్రీల శారీరక సమగ్రత లేదా స్వయంప్రతిపత్తిని గుర్తించడం కనీస సంస్కారం. పునరుత్పత్తి ఎంపికలు అంటే గర్భధారణ, గర్భ నిరోధకం, గర్భస్రావం మొదలైన విషయాలలో స్వంత శరీరం గురించి స్వయంగా నిర?యించుకునే హక్కు స్త్రీకి ఉన్నది. స్త్రీ స్వాభావిక విలువను గౌరవించకపోవడం, లైంగిక వేధింపులకు పాల్పడడం స్త్రీ వ్యక్తిత్వంపై అమానవీయ దాడి అవుతుంది. స్త్రీల శారీరక స్వయం ప్రతిపత్తిని ఆమె ప్రాథమిక హక్కుగా భారత రాజ్యాంగ అధికరణ 21 గుర్తించింది. శారీరక సమగ్రతను గోప్యత, స్వేచ్ఛ మానవ గౌరవంతో అనుసంధానించింది). మహిళ నమ్రత లేదా సౌమ్యతకు భంగం కలిగించడానికి వ్యతిరేకంగా, స్త్రీలకు రక్షణలు కల్పిస్తున్న నేర విచారణా చట్టం పరిధిలోకి స్త్రీ వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక సమగ్రత, గౌరవంపై దాడి చర్యలు వస్తాయి. అంతేకాదు, ప్రాథమిక న్యాయసూత్రాల వివేకం ప్రకారం మహిళా ఆయుష్ డాక్టర్ పట్ల ముఖ్యమంత్రి నితీశ్ అనుచిత ప్రవర్తన నైతిక దుర్మార్గం అవుతుంది. అటువంటి సిగ్గుమాలిన నైచ్యానికి పాల్పడిన వారిని పదవులు లేదా ఉద్యోగాల నుంచి తొలగించేందుకు దీన్ని తగిన కారణంగా న్యాయస్థానాలు దశాబ్దాల నుంచీ పరిగణిస్తున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ బహిరంగ అనైతిక ప్రవర్తన రాజ్యాంగ హక్కులు అయిన గౌరవం, స్వేచ్ఛ, గోప్యతలను ఉల్లంఘించడమే, సందేహం లేదు. బిహార్ ముఖ్యమంత్రి ఉదంతంలో ఈ ఉల్లంఘన మనం గుర్తించవలసిన మరీ ముఖ్యమైన నేరం. చెప్పవచ్చినదేమిటంటే ముఖ్యమంత్రి నితీశ్ చర్య ఆ బాధిత మహిళా డాక్టర్‌కే కాకుండా, ఆమె వలే ప్రభుత్వ సర్వీసుకు ఎంపికైన ఇతర మహిళా డాక్టర్లకూ మతస్వేచ్ఛపరంగానే కాకుండా, జెండర్ సమానత్వం విషయంలో కూడా తక్షణ, ప్రతికూల పర్యవసానాలను తప్పక సృష్టించే అవకాశాన్ని సూచిస్తోంది. తప్పుడు ప్రవర్తనా రీతులకు కారకుడు అయిన ముఖ్యమంత్రి పాలనలో ఉండే పరిస్థితులు ముస్లిం మహిళలకు సురక్షితమైనవేనా? పాలనా వ్యవహారాలను నిర్దేశించే మంత్రి పదవులలో ఉన్నవారు, ఉన్నతస్థాయి ప్రభుత్వాధికారులు బహిరంగంగా నైతిక నైచ్యానికి నిరోయంగా పాల్పడేందుకు అనుమతిస్తున్న పరిస్థితులలో, మహిళలు నిశ్చింతగా విధులు నిర్వర్తించేందుకు వీలైన పని ప్రదేశాలు ఉంటాయా? ఇప్పుడు సమస్త న్యాయస్థానాలూ స్త్రీలకు సమాన హక్కులు ఉన్నాయని వక్కాణిస్తున్నాయి. మహిళా గౌరవం, స్వయం ప్రతిపత్తి గురించి గంభీరంగా మాట్లాడుతున్నాయి. అయితే కోర్టుల వెలుపల విశాల సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నైతిక దుర్మార్గ చర్య (ఝూష్ శీట వీశీతీఝశ్రీ ుబతీజూఱబసవ%)ను ఒక సుప్రసిద్ధ అమెరికన్ నిఘంటువు ఇలా నిర్వచించింది: 'సమాజం మనోభావాలను, ఆమోదిత ప్రవర్తనా ప్రమాణాలను ఉల్లంఘించే చర్య'. మరింత స్పష్టంగా చెప్పాలంటే సాధారణ లేదా కనీస నైతికతకు పూర్తిగా తిలోదకాలు ఇవ్వడమే. మరొక ప్రసిద్ధ నిర్వచనాన్ని కూడా చూద్దాం. ఒక మనిషి తోటి మనుషులు, సమాజం పట్ల నిజాయితీని, న్యాయవర్తనను నీచంగా, హీనంగా, క్షుద్రంగా ఉల్లంఘించడమే నైతిక దుర్మార్గం. అంగీకృత, ఆచార బద్ధమైన విధులు, విధ్యుక్త ధర్మాలకు విరుద్ధంగా వ్యవహరించడం నైతిక దుర్మార్గమవుతుందని Blacks Law Dictionary పేర్కొంది. 'చట్టపరమైన శిక్షతో సంబంధం లేకుండా, స్వాభావికంగా దుర్మార్గమైన చర్య' నైతిక దుర్మార్గమని మరొక నిఘంటువు నిర్వచించింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే నైతిక దుర్బలత్వాన్ని కలిగి ఉన్న చర్య నైతిక దుర్మార్గం కిందకు వస్తుంది. న్యాయం, నిజాయితీ, సువ్యవస్థిత ప్రవర్తనా ప్రమాణాలకు విరుద్ధమైన చర్యలు నైతిక దుర్మార్గాలు. నైతిక దుర్మార్గ చర్యల అపరాధాలకు పాల్పడిన వ్యక్తులను ఉద్యోగాల నుంచి తొలగిస్తూ, సర్వీసు ప్రయోజనాలను నిరాకరిస్తూ తీర్పులు వెలువరించినప్పుడు న్యాయస్థానాలు తరచూ ఈ నిర్వచనాలను పునరుద్ఘాటించడం పరిపాటిగా ఉన్నది. ఒక మహిళ నమ్రత లేదా సౌమ్యతకు భంగం కలిగించే నేరాన్ని భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 74 (ఐపీసీ సెక్షన్ 354) ఇలా నిర్వచించింది: 'ఒక మహిళ నమ్రత లేదా సౌమ్యతను దెబ్బ తీసే ఉద్దేశంతో చేసే దాడి లేదా నేరపూరిత బలప్రయోగం. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఒక మహిళ మర్యాదకు భంగం కలిగించే ఉద్దేశం ఏ విధంగా వ్యక్తమైనా అది శిక్షార్హమే అవుతుంది. ఇందుకు ఏడాది కాలం జైలుశిక్షతో పాటు, జరిమానా అనివార్యమవుతుంది.

## పోలీసుల సేవలు ప్రశంసనీయం : డాక్టర్ కందుల నాగరాజు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవాలను పురస్కరించుకొని నెల రోజులపాటు బందోబస్తు చర్యలు చేపట్టిన పోలీసులకు అమ్మవారు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సం దర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ వరప్రసాద్‌ను విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్, ఉత్సవ కమిటీ సభ్యులు కందుల నాగరాజు ఆధ్వ ర్యంలో ఘనంగా సత్కరించారు. అమ్మవారి చిత్రపటాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలు విజయవంతంగా జరిగాయని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అలాగే విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఈ ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆలయ ఈవో శోభారాణి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయడం వల్ల ఉత్సవం మరింత వైభవోపేతంగా జరిగిందన్నారు. స్థానిక వన్టౌన్ పోలీసులు ఈ ఉత్సవాలలో కూడా భాగమయ్యారని కొనియాడారు. సిఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు పూర్తిస్థాయిలో ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అలాగే కేదారలక్ష్మి, వెంకటలక్ష్మి, శ్రీధర్, శ్రీకాంత్, భద్ర, రావు, ఎం ఎల్ ఎం రావు, జోగి, కృష్ణ, జయలక్ష్మి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి ఉచిత అంత్యక్రియలు - అవర్ హ్యాండ్స్ సేవా సంస్థ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని అనాథ మృతదేహం రోడ్డుపై కనిపించడంతో పోలీసులు విచారణ జరిపి తదుపరి పంచనామా చర్యలు పూర్తి చేసారు. రైటర్ నాయుడు మరియు కానిస్టేబుల్ చిరంజీవి అవర్ హ్యాండ్స్ సేవా సంస్థ ప్రతినిధి పిల్లి. గోవింద్ రాజుకు సమాచారం అందించిగా సమాచారంపై స్పందించిన అవర్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి పిల్లి గోవింద రాజు ఆ మృతదేహానికి ఉచిత దహన సంస్కారాలు నిర్వహిం చారు. సంస్థకు చెందిన అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని కాన్వెంటు కూడలి చావుల మధుమ్ శ్మశాన వాటికకు తరలించి, పిల్లి గోవిందరాజు తన సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వ హించారు. మానవత్వం ప్రతిబింబించే ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.



## ప్రేమకు ప్రతీక జీసస్ - సత్తిరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

### - కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం మరియు కరుణకు ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెక్రెటరీ చల్లపల్లి సత్తిరాజు ఆధ్వర్యంలో దక్షిణ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముందుగా వాసుపల్లి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ ప్రజాసేవే మతం అని బైబుల్ చెబుతుందన్నారు. అందుకే మహనీయురాలు మదర్ తెరిసా ఆ విధంగా సేవలందించి మానవుల్లోనే దేవుడిని చూసి ఎవరు చేయలేని సేవ చేసి అసలైన జీసస్‌కి నిర్వచనం ఇచ్చారు. ద గ్రేట్ క్రిస్టియన్ అంటే అందుకే ముందు నుండి అభిమానం అన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తమ అధినేత జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులందరికీ వాసుపల్లి గణేష్ కుమార్ మేరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసే విధంగా జగన్మోహన్ రెడ్డికి ఆ ప్రభు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వాసుపల్లి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లండా రమణ, లింగం శ్రీనివాస్, జ్యోతి, గరికిన వెంకటేష్, దూడ అప్పారావు, అంబటి అప్పలరాజు, గోవింద్ వైట్ రాజేష్, దానియమ్మ జానకమ్మ, దేవి, దాసు తేజారత్నం, కళ్యాణ్ లక్ష్మి, మహేష్, జిల్లా వైఎస్ఆర్సిపి నేతలతో పాటు, అధిక సంఖ్యలో దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్‌లో పర్యటించిన ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### - ప్రజల ఆకాంక్ష మేరకు శ్రీశ్రీశ్రీ ఎర్నిమాంబ అమ్మవారి ఆలయానికి స్థలాన్ని కేటాయించాలని ఎంపీ సమక్షంలో అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే - నియోజకవర్గ పరిధిలో రైల్వేకు సంబంధించిన పలు అంశాలను అధికారులు వివరించిన ఎమ్మెల్యే

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ రైల్వే స్టేషన్ ను విశాఖ లోకసభ ఎంపీ శ్రీ భరత్, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులతో పాటు జోన్ సంబంధించిన సంబంధించిన విషయాలు పట్ల అధికారు లతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక భక్తుల ఆకాంక్ష మేరకు శ్రీశ్రీశ్రీ ఎర్నిమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణానికి స్థలం కేటాయించాలని ఎంపీ శ్రీ భరత్ సమక్షంలో అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా నియో జకవర్గానికి సంబంధించిన రక్షణ గోడలు మరియు సాటిలైట్ స్టేషన్ ఇతర అంశాలపై అధికారులకు వివరించారు. అనంతరం ఎంపీ భరత్ మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.



## అక్రమంగా పెట్రోల్, డీజిల్ తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి

### - ఎంపీ హరీష్ బాలయోగి, జిల్లా ఎస్పీని కోరిన పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు పాండిచ్చేరి యానం నుంచి పెట్రోలు, డీజిల్‌ను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో కోనసీమ పెట్రోలియం డీలర్స్ అసోసియే షన్ ప్రతినిధులు ఎంపీ హరీష్ బాలయోగి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను కోరారు. పెట్రోల్, డీజిల్ అక్రమ తరలింపులు, అమ్మకాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న 270 పెట్రోల్ బంకులు అన్నీ కలిపి అమ్మిన అమ్మకాలు యానం ప్రాంతంలో ఉన్న ఎనిమిది బంకుల అమ్మకాలతో కూడా సరి సమానం కావడం లేదన్నారు. ఈ విధంగా చూస్తే తాము తీవ్ర నష్టాల సంక్షోభంలో కూరుకు పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కోనసీమ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీ హరీష్ బాలయోగి జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బి.వి తిరుమలరావు, జే.తాతబాబు, కె.అనిల్ కుమార్ ఇంకా తదితర బంకుల యాజమానులు పాల్గొన్నారు.

## వైసీపీ కౌన్సిలర్ సహా పలువురు తెదేపాలో చేరిక



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మున్సిపాలిటీలో వైసీపి కౌన్సిలర్ పుప్పాల దుర్గారావు ఆయన అనుచరులు సుమారు వంద మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి రాజా సూరి బాబురాజు ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో పెద్దాపురం నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్ సమక్షంలో 27వ వార్డు వైసీపీ కౌన్సిలర్ దుర్గారావు తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిన రాజప్ప పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసీపీని వీడినట్టు కౌన్సిలర్ దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు రంధి సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, ఆరిఫ్ అలీ, పెదకాపు, నూనె రామారావు, కోరుపూరి రాజు, కొల్లి దుర్గాప్రసాద్, భార్గవ్, ఉల్లి సత్తిబాబు, అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారునికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆటో అందజేత



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద మత్స్యకారుడు ఆకుల గోవిందు కుటుంబానికి ఆటో ఐస్ బాక్సులను బుధవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. మండలంలోని అచ్చంపేట ఎమ్మెల్యే నివాసం వద్ద రూపాయలు 3.12 లక్షలు విలువగల మూడు చక్రాలు ఆటో వాహనం, ఐస్ బాక్స్ అందజేశారు. లబ్ధిదారుని వాట 60 శాతం 1,92,400 కాగా 40 శాతం ప్రభుత్వ రాయితీ 1,20,000తో అందజేసిన ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లబ్ధిదారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి యువనాయకుడు నిమ్మకాయల రంగనాగ్, మండల టిడిపి గౌరవ అధ్యక్షులు తోటకూర శ్రీనుబాబు, మండల టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్ లావణ్య, వేట్లపాలెం మత్స్య శాఖ అభివృద్ధి అధికారి రాయి నూకరాజు, సహాయకులు చాగంటి పరుశురాం, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అడపా అప్పల స్వామి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిక్ ఆఫ్ ది డే: అందరి కళ్ళు ఆమెపైనే!



హీరోల సంగతి కాస్త పక్కన పెడితే.. హీరోయిన్లు ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. మరొకసారి బక్క చిక్కిపోయి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అయితే హీరోయిన్లు అందరూ ఇలాగే ఉంటారా అంటే కాదనే చెప్పాలి. కొంత మంది హీరోయిన్స్ మాత్రం తమ శరీరంలో జరిగే అనూహ్య మార్పుల కారణంగా ఉన్నట్టుండి బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్య పరుస్తారు. ఆ తర్వాత సన్నబడి ఆ కొత్త లుక్కుతో మరోసారి ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అలాంటి వారి జాబితాలోకి ప్రముఖ హీరోయిన్ నివేదా థామస్ కూడా వచ్చి చేరింది. ఒకప్పుడు తన అందంతో నటనతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఈమె సడన్‌గా 35 చిన్నకథ కాదు అనే సినిమాలో గుర్తు పట్టలేనంతగా.. తల్లి పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. బరువు పెరిగిపోయి విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె ఇప్పుడు మళ్లీ తన గ్లామర్ టచ్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. స్లీవ్ లెస్ చుడీదార్ ధరించిన ఈమె తన అందంతో కాస్త బరువు తగ్గి స్టైలిష్‌గా ఫోటోలకు ఫోజులిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఒక తాజాగా నివేదా థామస్ షేర్ చేసిన ఆ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా పిక్ అప్ ది డే అని అవమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అలా తన అందంతో మరోసారి వార్తల్లో నిలిచింది నివేదా థామస్. నివేదా థామస్ సినిమాల విషయానికొస్తే.. చివరిగా 35 చిన్న కథ కాదు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు ప్రకటించకపోయినా ఇలా తన లుక్కుతో హాట్ టాపిక్‌గా మారింది.

1994 నవంబర్ 2న మద్రాసులో జన్మించిన ఈమె ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి బ్యాచి లర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది. పేరుకే తమిళ నటి అయినప్పటికీ ఏకంగా ఆరు భాషలను అనర్గళంగా మాట్లాడ గలదు. అలా మలయాళం, తమిళ్ ఫ్రెంచ్, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించింది. సన్ టీవీలో ప్రసారమైన ప్రముఖ తమిళ సీరియల్ మై డియర్ భూతంలో నటించి బాలనటిగా తన కెరీర్‌ను మొదలుపెట్టిన ఈమె ఆ తర్వాత నటిగా తన కెరియర్‌ను ఆరంభించింది. అలా 2008లో మొదలైన ఈమె నటన ప్రస్థానం 2016 వరకు తమిళ్, మలయాళం చిత్రాలలో నటించింది. ఇక 2017లో తొలిసారి నిన్ను కోరి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన నివేదా థామస్.. ఆ తర్వాత జై లవకుశ సినిమాలో కూడా నటించింది. ఇక 118, బ్రోచేవారెవరురా, జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్, వకీల్ సాబ్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకు లను అలరించింది. ఇక సినిమాలే కాకుండా వెబ్ సిరీస్లలో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు.. అందరి కళ్ళు ఈమె పైనే అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.

# రాజే యువరాజై.. సూపర్ కూల్ డార్లింగ్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తొలి హారర్ కామెడీ థ్రిల్లర్ ది రాజా సాబ్. పీపుల్ మీడియా బ్యానర్‌తో కలిసి బాలీవుడ్ మేకర్ ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు. సంజయ్ దత్, బోమన్ ఇరానీ, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీలో హీరోయిన్‌లుగా మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ నటిస్తున్నారు. డిసెంబర్ 5న ముందు రిలీజ్ చేయాలని ప్లాన్ చేసిన మేకర్స్ ఫైనల్‌గా సంక్రాంతికి బరిలో దిగుతున్నారు. జనవరి 9న పాన్ ఇండియా వైడ్‌గా భారీ స్థాయిలో ది రాజా సాబ్ రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్‌కు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించారు. 2025లో తను నటించిన కొత్త సినిమాలేవీ రిలీజ్ కాకపోవడంతో ప్రభాస్ ఈ మూవీతో తన అభిమానుల్ని ఖుషీ చేయాలనుకుంటున్నాడట. ఇప్పటికే లిరికల్ వీడియోలతో ప్రమోషన్స్ ప్రారంభించిన టీమ్ డిసెంబర్ 27బనుంచి ప్రమోషన్స్‌ని పీక్స్‌కు తీసుకెళ్లబోతోంది. ఈ రోజు భారీ స్థాయిలో ప్రీరిలీజ్ ఈ వెంట్‌ని మేకర్స్ నిర్వహించబోతున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేయడంతో బిజినెస్ కూడా పతాక స్థాయిలో జరిగినట్టుగా తెలుస్తోంది. సినిమా రిలీజ్‌కు టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో టీమ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా క్రిస్మస్ సందర్భాన్ని పురస్కరించుకుని విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. చాలా కూల్‌గా సాగుతూ అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. క్రిస్మస్ స్టార్, క్రిస్మస్ శాంటా ఐడల్ ముందు కలర్ కలర్ లైట్స్ సెట్ చేసి ప్రభాస్ గిఫ్ట్లు పేరుస్తున్న విజువల్స్, అందులో ప్రభాస్ చాలా జోవియల్‌గా కనిపిస్తున్న విధానం సినిమా ఎంత కామెడీని పంచనుందో స్పష్టం చేస్తోంది. రాజే యువరాజై కొలిచేటి తొలి ప్రేమికుడే అంటూ సాగే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి.

ఓవరాల్‌గా కూల్ విజువల్స్‌తో క్రిస్మస్‌కు రిలీజ్ చేసిన ప్రోమో అంచనాల్ని పెంచేస్తోంది. ఓ మ్యాన్షన్ నేపథ్యంలో సాగే కథగా దీన్ని తెరకెక్కించారు. ఇందులో జరిగే వింతలు, ఆత్మలు చేసే అల్లరి ప్రధానంగా సాగనుంది. సం జయ్‌దత్ ఇందులో ప్రభాస్‌కు గ్రాండ్ ఫాదర్‌గా నటిస్తున్నాడని, అతని నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయని ఇప్పటికే ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. కామెడీ అంశాలతో సాగే థ్రిల్లర్ కథగా రూపొందిన ఈ సినిమా ఈ సంక్రాంతికి భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఫస్ట్ టైమ్ తన పంథాకు భిన్నంగా కామెడీ థ్రిల్లర్ కథని ట్రై చేస్తున్న ప్రభాస్ ది రాజా సాబ్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుంటా అన్నది వేచి చూడాల్సిందే.

# విజయ్ 'జన నాయగన్'.. తెలుగు రిలీజ్ సంగతేంటి?



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి.. ఇప్పుడు జన నాయగన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రాజకీయాల్లో ఫుల్ బిజీగా ఉన్న విజయ్.. జన నాయగన్ తర్వాత మళ్లీ సినిమాల్లో నటించే ఛాన్స్ కనిపించడం లేదు. దీంతో ఆయన కెరీర్‌లో ఇదే చివరి మూవీ అని చెప్పవచ్చు. హెచ్. వినోత్ దర్శకత్వం వహిస్తున్న జన నాయగన్ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ పై వెంకట్ కె.నారాయణ రూపొందిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. జనవరి 9వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే జన నాయగన్ మూవీ థియేట్రికల్ డీల్స్ ఇప్పటికే కంప్లీట్ అవ్వగా.. కన్నడలో కేవీఎన్ సంస్థనే రిలీజ్ చేయనుంది. తమిళంలో ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు రిలీజ్ చేస్తుండగా.. నార్త్ రైట్స్‌ను జీ స్టూడియోస్ సొంతం చేసుకుంది. కానీ తెలుగు హక్కుల విషయంపై క్లారిటీ లేనప్పటికీ.. కేవీఎన్ సంస్థ తాజాగా అనౌన్స్ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో జన నాయగన్ మూవీని పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూట్ చేయనుందని వెల్లడించింది. ఈ మేరకు ప్రత్యేక పోస్టర్ తో సోషల్ మీడియాలో ప్రకటించింది. నిజానికి.. టాలీవుడ్ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత, యంగ్ ప్రొడ్యూసర్ నాగవంశీ తెలుగు రైట్స్ దక్కించుకుంటారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ప్రముఖ నిర్మాత దిల్ రాజు పేరు కూడా వినిపించింది. వారిద్దరిలో ఒకరు విడుదల చేస్తారని ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్.. రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేయడంతో.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు విడుదల విషయంలో ఇది అన్ ఎక్స్పెక్టెడ్ అనే చెప్పాలి. ఇప్పటికే కొన్ని వందల సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేసిన పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్.. తెలుగులో రిలీజ్ చేయడం ఒకెత్తు అయితే.. ఎన్ని థియేటర్స్‌లో విడుదల చేస్తుందోనన్న విషయం మరో ఎత్తు. ఎందుకంటే సంక్రాంతికి ఏకంగా ఐదు టాలీవుడ్ స్ట్రయిట్ మూవీస్ రిలీజ్ అవుతున్నాయి. డబ్బింగ్ సినిమాల్లో జన నాయగన్‌తో పాటు పరాశక్తి కూడా ఉంది. దీంతో జన నాయగన్‌కు తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని స్క్రీన్స్ దక్కుతాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా జనవరి 9వ తేదీన పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్‌లో నటిస్తున్న ది రాజా సాబ్ కూడా విడుదల కానుంది. కాబట్టి జన నాయగన్‌కు థియేటర్స్ భారీగా దొరకడం కాస్త కష్టమే. మరి చూడాలి ఏం జరుగుతుందో..

# ప్రొడ్యూసర్స్‌కి ఇచ్చిపడేసిన రామ్‌గోపాల్ వర్మ!



ఇండియన్ బాక్సాఫీస్‌తో పాటు వరల్డ్ వైడ్‌గా సంచలనాలు సృష్టిస్తున్న మూవీ ధురంధర్. రణ్‌వీర్‌సింగ్ హీరోగా ఆదిత్యధర్ రూపొందించిన స్పై యాక్షన్ డ్రామా ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండియాగా మారింది. దేశ వ్యాప్తంగా విమర్శలతో పాటు ప్రశంసల్ని సొంతం చేసుకుంటున్న ఈ సినిమా ఇప్పటి వరకు వరల్డ్ వైడ్‌గా రూ.960 కోట్లు రాబట్టి సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. త్వరలో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరబోతోంది. ఈ నేపథ్యంలో కొంత మంది సెక్యులర్స్ సినిమాపై విమర్శలు చేస్తుంటే మరి కొంతమంది ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు ఆదిత్యధర్‌పై ప్రశంసల వర్షం కురిపించిన సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తాజాగా ధురంధర్‌పై మరోసారి స్పందించారు. ఇండియన్ సినిమాల్లో ధురంధర్ గేమ్ ఛేంజర్ అని కితాబిచ్చిన వర్మ స్టార్స్‌ని, వీఎఫ్ ఎక్స్‌ని, భారీ సెట్స్‌ని, ఐటమ్ సాంగ్స్‌ని, హీరో వర్షిప్‌ని నమ్ముకుని సినిమాలు చేసే మేకర్స్‌కి ఇచ్చిపడేశారు. ధురంధర్ లాంటి పాథ్ బ్రేకింగ్, మోన్‌స్టర్ లాంటి బ్లాక్ బస్టర్ వచ్చినప్పుడు ఇండస్ట్రీ వర్గాలు ఇలాంటి సినిమాని కావాలనే పట్టించుకోరు. ఒక పీడకలలా భావిస్తారు. కారణం దాని ప్రమాణాలకు తగ్గట్టుగా వారు చేయలేకపోవడమే. ప్రస్తుతం నిర్మాణంలో సోకాల్డ్ పాన్ ఇండియా బిగ్ ఫిల్మ్స్ విషయంలో దీని ఎఫెక్ట్ కచ్చితంగా పడుతుందన్నారు. వీటి కథలని ధురంధర్‌కు ముందు తీసిని సినిమాల తరహాలో రాసి తీశారు. అవి ఖచ్చితంగా వర్కవుట్ అవుతాయని వారు బలంగా నమ్ముతున్నారు. ఇక్కడ ఇంకా ఆందోళనకరమైన విషయం ఏంటంటే ధురంధర్ గొప్ప హిట్ కావడమే కాకుండా కానీ అది జరగదు. గత 50 ఏళ్లుగా చర్చిస్తున్న సినిమా కూడా అని తేల్చి చెప్పాడు. అంతే కాకుండా ధురంధర్ ఇండియన్ మేకర్స్ మర్చిపోలేని ఓ భయానకమైన డాగ్ అని అభివర్ణించాడు. అంతే కాకుండా మరో విషయాన్ని కూడా ఉదహరించాడు. మనలోని ప్రతి ఒక్కరు మరొకరి ఇంటికి వెళ్లినప్పుడు ఓ సంఘటనను ఎదుర్కొన్నాము. ఒకరి ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ ఓ భయంకరమైన పెద్ద డాగ్ మనల్ని చూస్తూ భయపెడుతూ ఉంటుంది. దాని యజమాని అది ఏమీ చేయదని చెప్పినప్పటికీ మనలో మాత్రం దాని భయం అలాగే ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సినిమా ప్రొడక్షన్ కంపనీల్లో కనిపించకుండా తిరుగుతూ భయపెట్టే మోన్‌స్టర్‌గా ధురంధర్ మూవీని అభివర్ణించారు. ఈ సినిమాని మర్చిపోవడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉంటారు కానీ వారి మైండ్‌లో ఈ సినిమా రన్నవుతూనే ఉంటుంది. ఫార్ములా, వీఎఫ్ ఎక్స్, స్టార్ డ్రైవెన్ మసాలా సినిమాల మాదిరిగా కాకుండా ధురంధర్ స్టార్ పవర్ కంటే కంటెంట్, క్రాఫ్ట్ విషయంలో ప్రశంసలు దక్కించుకుంటోంది. ఇప్పటికీ హీరో వర్షిప్ (హీరో ఆరాధన) సినిమాలకు కట్టుబడి ఉన్న వారందరికి ధురంధర్ ఒక హారర్ మూవీగా నిలుస్తుందన్నారు వర్మ. ధురంధర్‌లో కంటెంట్ ప్రధానంగా సాగడంతో స్టార్‌కు బదులుగా సినిమాని అత్యధిక శాతం ప్రేక్షకులు ఇష్టపడుతున్నా కారణంగా మాస్ మసాలా ఫార్మాట్‌లో రెగ్యులర్ టెంప్లెట్‌లలో సినిమాలు తీసేవారు అదే ఫార్ములాలో బందీలుగా మిగిలిపోతారు. అయితే ధురంధర్ ప్రభావం నుంచి అంతా బయటపడాలని వీరు భావించినా ధురంధర్ ప్రభావం వెంటాడుతూనే ఉంటుందన్నారు. అంతే కాకుండా పాత చింతకాల పద్దతుల్ని పక్కన పెట్టి మేకర్స్ అంతా ఆదిత్యధర్ చూపించిన మార్గంలో అతను చూపించిన సినిమాటిక్ ప్రమాణాలని పాటించాలన్నారు. ఓ రకంగా వర్మ హీరో వర్షిప్‌ని పెంచి పోషించి ఇప్పటికీ అదే ఫాలో అవుతున్న మేకర్స్‌కు ఈ సందర్భంగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేయడం ఆసక్తికరంగా మారింది.

# గాజువాకలో సెలెస్ట్ మాల్ ప్రారంభోత్సవం

**- గాజువాకలోని సెలెస్ట్ మాల్ - ఈ ప్రాంతానికి ఒక కొత్త రిటైల్, వినోద కేంద్రం**







**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** గాజువాకలోని ప్రతిష్టాత్మక సెలెస్ట్ గేటెడ్ కమ్యూనిటీ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న సెలెస్ట్ మాల్, అధికారికంగా ప్రజల కోసం తన తలుపులు తెరిచింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబడిన ఈ మాల్ నాలుగు అంతస్తులలో విస్తరించి ఉంది మరియు దాదాపు 100,000 చదరపు అడుగుల ఆధునిక రిటైల్ మరియు జీవనశైలి స్థలాన్ని అందిస్తోంది. ఇది ఈ ప్రాంతంలో అత్యంత ముఖ్యమైన రిటైల్ కేంద్రాలలో ఒకటిగా నిలుస్తుంది. డొమినోస్, మెక్ డొనాల్డ్స్. వి2 రిటైల్, ఎంఎస్ రావు హెరీమ్ ఫర్నిషింగ్స్, రిలయన్స్ ఫ్యాషన్, కియాసా, వోగ్, అర్బన్ సెలూన్ మరియు ఆకాష్ ఇన్స్టిట్యూట్తో సహా అనేక ప్రముఖ అంతర్జాతీయ మరియు జాతీయ బ్రాండ్లు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభిం చాయి.

సందర్శకులకు ఒకే చోట విస్తృత శ్రేణి భోజనం, దుస్తులు, రిటైల్ మరియు విద్యా సేవలను అందిస్తున్నాయి. విస్తృతమైన భోజన ఎంపికలు మరియు వినోద కార్యకలాపాలతో వినియో గదారుల అనుభవాన్ని మెరుగుపరిచేందుకు, ఆలోచనాత్మకంగా రూపొందించిన ఫుడ్ కోర్ట్. కుటుంబ వినోద ప్లే జోన్ మరియు మరిన్ని రిటైల్ బ్రాండ్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ మాల్ ఇప్పటికే రిటైలర్ల నుండి బలమైన స్పందనను అందుకుంది. అనేక బ్రాండ్లు వివిధ అంతస్తులలో తమ కార్యకలాపాలను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం చర్చలు జరుపుతున్నాయి. డిసెంబర్ 22 నుండి 28 వరకు గ్రాండ్ క్రిస్మస్ కార్నివాల్ మరియు టాలెంట్ హంట్ నిర్వహించబడుతుంది. దీనికి ప్రజల నుండి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఈ టాలెంట్ హంట్కు మాస్టర్ లుక్స్ రాజశేఖర్ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తారు. తన వ్యూహాత్మక ప్రదేశం, సమకాలీన డిజైన్ మరియు పెరుగుతున్న బ్రాండ్ల శ్రేణితో, సెలెస్ట్ మాల్ గాజువాక మరియు చుట్టుపక్కల ప్రాంతాల పౌరులకు ఇష్టమైన షాపింగ్, భోజనం మరియు వినోద కేంద్రంగా మారనుంది.

# వెంకటేశ్వర స్వామికి వామనావతార అలంకరణ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే 85వ వార్షిక దశావతార మహోత్సవాల్లో భాగంగా అయిదవరోజు బుధవారం వెంకటేశ్వర స్వామి వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కే జగదీశ్వరరావు, ఆలయ చైర్మన్ జల్లూరి వీర్రాజుల ఆధ్వర్యంలో మహోత్స వాల్లో రెండో రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని వామానావతారంలో లో ప్రత్యేక రీతిన అలంకరించి విశేష పూజలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడు తూ ముఖ్యమైన పర్వదినాల్లో స్వామివారిని పది అవతారాల్లో అలంకరించి విశేష పూజలు నిర్వహిం చనున్నట్లు చెప్పారు. పూజల్లో భాగంగా రాత్రి ఆలయంలో స్వామివారికి ఊయల సేవ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక భజనా కార్యక్రమం నిర్వహిం చగా ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక అలంక రణలో ఉన్న వెంకటేశ్వర స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

# శివయ్య సేవలో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి సింధు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానానికి భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు బుధవారం విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో పాల్గొన్నారు. వారికి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి సాదరంగా స్వాగ తం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.

దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అం దించగా, కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా శ్రీవాయులింగేశ్వరుని తీర్థప్రసాదాలు, చిత్రపటంను, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఇపి-2020 లక్ష్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులు ఉండాలి : విఎస్‌యు రిజిస్ట్రార్













**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే. సునీత పిలుపునిచ్చారు. యూనివర్సిటీలోని సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన 'జాతీయ విద్యా విధానం-2020లో ఉపాధ్యాయ విద్యపై దృక్పథాలు' అనే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది.

ముఖ్య అంశాలు: వృత్తిపరమైన సామర్థ్యం: నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారానే ఉత్తమ బోధన సాధ్యమవుతుందని, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచుతాయని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

విశ్లేషణాత్మక ఆలోచన: విశిష్ట అతిథిగా విచ్చేసిన ద్రావిడ యూనివర్సిటీ ఆచార్యురాలు డాక్టర్ ఆర్. యశోద మాట్లాడుతూ, గణిత బోధనలో లాజికల్ థింకింగ్ ప్రాముఖ్యతను వివరించారు. సాంకేతికతను జోడించడం వల్ల విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు.

సర్టిఫికెట్ల ప్రదానం: శిక్షణ పూర్తి చేసుకున్న B.Ed కళాశాల ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులకు రిజిస్ట్రార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.విజయ, పిఎం ఉషా ఆక్టివిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.మధుమతి, సోషల్ వర్క్ విభాగ అధ్యాపకులు డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో 'బ్లాగింగ్, ఎస్ఈఓ'పై ఆసక్తికర శిక్షణ







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో, PM-USHA (ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) సహకారంతో నిర్వహిస్తున్న 12 రోజుల "సృజనాత్మక రచన మరియు ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్" సర్టిఫికేట్ కోర్సు బుధవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ రోజు 'బ్లాగింగ్ మరియు ఎస్ఈఓ' అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.ఎస్.యు కళాశాల ఆంగ్ల విభాగానికి చెందిన అధ్యాపకులు టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. డిజిటల్ యుగంలో రచనకు ఉండాల్సిన సాంకేతిక నైపుణ్యాల గురించి ఆయన వివరించారు. ఉదయం జరిగిన కార్యక్రమములో రచయితలకు అవసరమైన 'ఎస్ఈఓ సూత్రాల'పై ఆయన అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటర్నెట్‌లో కంటెంట్ రాసేటప్పుడు కీవర్డ్స్, మెటా డిస్క్రిప్షన్స్ మరియు బ్యాక్ లింక్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం 'బ్లాగింగ్ కళ' అనే అంశంపై మాట్లాడుతూ, ఒక బ్లాగ్ పోస్ట్‌ను ఎలా రూపొందించాలి, పాఠకులను ఆకట్టుకునే శీర్షికలు ఎలా పెట్టాలి అనే విషయాలపై శిక్షణ ఇచ్చారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం జరిగిన సెషన్‌లో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు.

ఇందులో భాగంగా విద్యార్థులు నిర్దేశించిన కీవర్డ్స్‌ను ఉపయోగిస్తూ 500 పదాలతో సొంతంగా బ్లాగ్ పోస్ట్‌లు రాశారు. చివరగా కంటెంట్ ఏ మేరకు విజయం సాధించిందో తెలుసుకునే 'అనలిటిక్స్ రివ్యూ' విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు సమన్వయకర్త మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బి.ఎస్.ఎస్. భగవాన్, కో-కోఆర్డినేటర్ డా. ఆర్. ప్రభాకర్, మరియు ఆంగ్ల విభాగ అతిథి అధ్యాపకులు డా. బి. శామ్యూల్ మార్క్, వి.భాగ్య జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# గోమతి నగర్‌లోని నారాయణ స్కూల్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని గోమతి నగర్ నారాయణ గోమతి సిబిఎస్ఇ స్కూల్లో ప్రీ - క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణమంతా క్రిస్మస్ శోభతో కళకళలాడింది. క్రిస్మస్ తాత (సాంటా క్లాజ్) వేషధారణలో విద్యార్థులు పాల్గొని చిన్నారులకు ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య రెడ్డి, సునైనా పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రిన్సిపాల్ మాట్లా డుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, సేవాభావాలకు ప్రతీక అని, పిల్లల్లో సానుకూల దృక్పథం, సహచర్యం, సేవా మనసు పెంపొందేలా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రిస్మస్ జననకథను నాటకరూపంలో ఆవిష్కరించి, వివిధ వేషధారణలతో ప్రేక్షకులను అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కరోల్ పాటలు స్కూల్ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. కార్యక్రమాన్ని స్కూల్ కోఆర్డినేటర్లు సక్రమంగా నిర్వహించారు. చివరగా అందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి : గూడూరు రూరల్ సిఐ కిషోర్ బాబు



**గూడూరు, (రాజధాని వార్తలు):** చదువుల్లో ఉన్నత ర్యాంకులు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రాక్టీస్ చేస్తూ ఉన్నత స్థాయికి వెళ్లాలని గూడూరు రూరల్ సీఐ కిషోర్ బాబు వెల్లడించారు. బుధవారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రోటరీ క్లబ్, ది గూడూరు క్రికెట్ క్లబ్, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌ను రూరల్ సీఐ కిషోర్ బాబు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. రూరల్ సీఐ కిషోర్ బాబు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసర మని క్రీడల వల్ల శారీరక ఆరోగ్యం పెరుగుతుందని దీనివల్ల మాన సికంగా ఉల్లాసంగా ఉండవచ్చని సూచించారు క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఏదైనా క్రీడా స్ఫూర్తితో చూడాలని పిల్లల్లో ఉన్న క్రీడా ఆసక్తిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ముని గిరీష్, శ్రీధర్ రెడ్డి, బాల కృష్ణంరాజు, అనిల్, పివి కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ఉండాలి




**గూడూరు, (రాజధాని వార్తలు):** సమాజంలో బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్క తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివజ్యోతి పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు తూర్పువీధి అంగన్వాడీ కేంద్రంలో అర్బన్ సిడిపిఓ మెహబూబీ ఆదేశాల బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ వంద రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బాలికలకు విద్యుత్‌తోనే సమాజంలో విలువ ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క తల్లిదండ్రులు చదివించాలన్నారు. అంతేకాకుండా బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జి వి రత్నమ్మ, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# 26న సమైక్య తెలుగు దినోత్సవం



**విజయనగరం, (రాజధాని వార్తలు):** తెలుగు భాషా పరిరక్షణ సమితి, సమైక్య భారతి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి సమితి సంయుక్తంగా ఈనెల 26వ తేదీన సమైక్య తెలుగు దినో త్సవం నిర్వహిస్తున్నామని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. గురజాడ అప్పారావు స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆహ్వానప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు సంస్మరణ నేపథ్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, ఏకపాత్రాభినయం పోటీలు, వందేమాతరం గేయానికి 150 ఏళ్ల నేపథ్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జిల్లా కేంద్రంలో వివిధ పాఠశాలల్లో ఇప్పటికే నిర్వహించామని విజేతలుగా నిలిచిన వందమంది విద్యార్థులకు 26వ తేదీ ఉదయం 9:30 గంటలకు కేఎల్ పురంలో గీతాంజలి పాఠశాలలో బహుమతి ప్రదానం చేస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య శరత్ చంద్రబాబుతోపాటు కుసుమంచి సుబ్బారావు, సాగి శివ సీతారామరాజు స్మారక కళా పీఠం వ్యవస్థాపకులు నాలుగెలుస్సుల రాజు తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతికోత్సవంలో లయ లాస్య డాన్స్ అకాడమీకి చెందిన బెల్లాన రాజు నృత్య దర్శకత్వంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన గావిస్తారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, సమితి కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ, వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి, విశ్రాంత ఉపాధ్యాయులు దేవరశెట్టి శ్రీరామమూర్తి, డిమ్స్ రాజు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస రావు, డైరెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరం

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** వినియోగదారులు తమకు కల్పించిన చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ అన్నారు. వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, విధానాలు గురించి తెలుపుతూ, చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల ప్రాధాన్యతను వివరించారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఎస్.ఈశ్వర్ రావు వినియోగదారుల హక్కులపై పవర్ పాయింట్ ప్రదర్శన నిర్వహించి, వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, విధానాలు, వివిధ సెక్షన్ల పై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు సి.హెచ్. అచ్యుతరావు,




వి.భాను ప్రసాదరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి.ఎస్. మాధవరావు, సుగుణ కుమారి, జె.షర్మిలా రాణి, డాక్టర్ శాంతి ప్రియ, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసరావు, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గజపతినగరం సబ్ స్టేషన్ మరమ్మత్తు పనుల్లో భాగంగా పెయింటింగ్ వేయు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రఘు బుధవారం తెలిపారు. మండలంలోని గంగచోళ పెంట, పట్రువాడ, కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవి పేట, దావాలపేట, బూడిపేట, కొనిస, మెంటాడ, మర్రి వలస, సాలిపేట, చిట్టయ్యవలస, మధుపాడ, మరుపల్లి, తమ్మారాయుడిపేట, గుడివాడ, ఎన్టీఆర్ పురం, శ్రీరంగరాజపురం, ఎం.వెంకటాపురం, గజపతినగరం, పురిటిపెంట, సీతారాంపురం, పిడిసిల, గ్రామాలకు ఈ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కరప మండల విద్యార్థుల ప్రతిభ

## - జాతీయ స్థాయికి సైన్స్ ప్రాజెక్టులు






**కరప, (రాజధాని వార్తలు):** విజయ వాడలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కాకినాడ జిల్లా నుంచి ప్రదర్శించిన 11 ప్రాజెక్టుల్లో కరప మండలానికి చెందిన 5 ప్రాజెక్టులు ఎంపికైనాయి. ప్రజాపరిషత్ పరిధిలోని హైస్కూళ్ల విద్యార్థులు రూపొందించిన ఈ ప్రాజెక్టులు మండలానికి గర్వకారణంగా నిలిచాయి. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ ప్రతిభను మరోసారి నిరూపించాయని మండల విద్యాధికారులు కె.బుల్లి కృష్ణవేణి, ఈ.సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ ఫెస్టివల్‌కు 3 ప్రాజెక్టులు గ్రూప్ విభాగంలో జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్, కరపకు చెందిన ఆశాజ్యోతి, నవ్యశ్రీ, వాణిదేవి (గైడ్. గౌస్ జానీ) విండో మస్కిటో ప్రొటెక్టర్, గొర్రిపూడి హైస్కూల్ విద్యార్థి వినయ్ తేజ్ (గైడ్. బెహరా మూర్తి) సోలార్ ట్రాకర్, గురజనాపల్లి హైస్కూల్ విద్యార్థి వి.వి.రమణ మూర్తి నెక్స్ట్ జెనరేషన్ ఇంటరాక్టివ్ ప్రోగ్రెస్ అనాలసిస్ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. జనవరి 19 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్–2025లో ఇవి ప్రదర్శించబడతాయి. రాష్ట్రీయ ప్రదర్శనకు 2 ప్రాజెక్టులు పెద్దాపురపాడు హైస్కూల్ విద్యార్థులు పల్లవి లాస్య, శన్మంతా (గైడ్. నాగరాజేశ్వరి) రివర్ క్లీనింగ్ బోట్, కరప హైస్కూల్ ఆశాజ్యోతి, నవ్యశ్రీ వాణిదేవి (గైడ్. గౌడ్ జానీ) విండో మస్కిటో ప్రొటెక్టర్ ప్రాజెక్టులు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు అర్హత పొందాయి.మండల విద్యాశాఖ అధికారులు ఎంపికైన విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. మండలం నుంచి మరిన్ని విద్యార్థులు శాస్త్ర రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.

# సీతం కళాశాల ఆధ్వర్యంలో బిగ్ బాస్ సీజన్ 9 విజేత కళ్యాణ్ పడాలకి అభినందనలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** సీతం కళాశాల ఆధ్వర్యంలో బిగ్ బాస్ సీజన్ 9 విజేత కళ్యాణ్ పడాలకి అభినందనలు తెలిపారు. కళాశాలలో ఒక సక్సెస్ మీట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం అతని అద్భుతమైన విజయాన్ని స్మరించుకొని మరియు అతని సంకల్పం, స్థితిస్థాపకత మరియు విజయవంతమైన ప్రయాణంతో విద్యార్థులను ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎం-కేడ్ పథకం ద్వారా పెద్దగెడ్డ ప్రాజెక్టు అభివృద్ధి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఎం–కేడ్ పథకం ద్వారా పెద్దగెడ్డ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి ఢిల్లీ నుంచి బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రాజెక్టు కోసం రూ.78.2 కోట్లతో రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ప్రస్తుతం డిడిఆర్ రూపొందించే స్థాయిలో ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వపు 'జల శక్తి మంత్రిత్వ శాఖ' ఆధ్వర్యంలోని (పి ఎం కె ఎస్ వై) ఎం క్యాడ్ డబ్ల్యు ఎం అనే పైలట్ ప్రాజెక్టులో భాగంగా పెద్దగెడ్డ ప్రాజెక్టు కోసం ఈ పథకం అమలు చేయబడుతోంది. ఈ పథకానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుంది. ఈ ప్రాజెక్టు ఆధునీకరణ పనుల ద్వారా మొత్తం 7,567 ఎకరాల (3,061 హెక్టార్లు) ఆయకట్టు సాగులోకి రానుంది.

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం :**

అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ ప్రాజెక్టును నిర్మిస్తారు. దీనిలో భాగంగా ప్రతీ హెక్టారుకు భూగర్భం నుంచి పైప్‌లైన్ వేస్తారు. పైపుల్లోకి నీటిని తోడేందుకు ప్రాజెక్టు వద్ద మోటార్లు బిగిస్తారు. ఈ పైప్‌లైన్‌లలో సెన్సార్‌ను ఏర్పాటు చేసి, జిపిఎస్‌ద్వారా శాటిలైట్‌కు అనుసంధానం చేస్తారు. కంట్రోల్ రూమ్ ద్వారా వీటిని పర్యవేక్షిస్తూ, జిపిఎస్ ద్వారా కావాల్సినంత నీటిని మాత్రమే ఆ హెక్టారుకు విడుదల చేస్తారు.

**లబ్ది పొందే ప్రాంతాలు:**

పాచిపెంట మండలం: పాచిపెంట, గార్లవలస, గరిల్లవలస, తోటవలస, మిర్తివలస, కొత్తవలస, మల్లాపురాజుపేట, మాతుమూరు, పాంచాలి, కూనంబండవలస, గురువినాయుడుపేట, మోసూరు.

రామభద్రపురం మండలం: కొట్టక్కి, జన్నివలస, తారాపురం, రామభద్రపురం, ఇట్లమామిడిపల్లి, సోంపురం, బుసాయవలస.

నిర్వహణ:– ఈ ప్రాజెక్టు పరిధిలోని నీటి వినియోగదారులు (వాటర్ యూజర్స్) వెంటనే సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం 1860 కింద ఒక నీటి వినియోగదారుల సంఘాన్ని (డబ్ల్యు యు ఎస్) ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతు సంఘాలే పూర్తిగా ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను చేపడతాయి.

పర్యవేక్షణ:– ఈ పనుల పర్యవేక్షణ బాధ్యతను కమిషనర్ (సి ఎ డి ఎ) ఉత్తర కోస్తా ప్రధాన ఇంజనీర్ (విశాఖపట్నం), మరియు విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లకు అప్పగించారు. వీరంతా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# యూరియా వినియోగాన్ని తగ్గించండి

## - రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచన

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వరి పంటకు రైతులు ఉపయోగించే యూరియాను ఒక్కో ఎకరాకు మూడు బస్తాలలోపు మాత్రమే ఉపయోగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ రైతులకు సూచించారు. సామర్లకోట మండలం జి మేడ పాడు గ్రామంలో రైతులకు కార్డులపై పంపిణీ చేస్తున్న యూరియా సరఫరాను జెసి అపూర్వ భరత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియా వినియోగాన్ని తగ్గించి నేలను పరిరక్షించాలని తెలిపారు. ఎకరాకు మూడు బస్తాలకు మించి యూరియా వాడకుండా రైతులు జాగ్రత్త పడాలన్నారు. మిగిలిన ఒక బస్తా స్థానంలో నానో యూరియా, నానో డీఏపీలు రైతుల ఉపయోగించాలన్నారు. ఈ సందర్భంగా యూరియా నిల్వలను, వాటి పంపిణీపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి నేరుగా ఎద చల్లిన పంట పొలాలను పరిశీలించారు. వాటి బాధక సాధకాలపై రైతులని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సందర్భంగా విఆర్వోలతో ఆయన రెవెన్యూ రికార్డులు, తదితర అం



శాలపై సమీక్షించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెసివెంట కాకినాడ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దుర్గాలక్ష్మీ, మండల వ్యవ సాయ అధికారి వి మురళీధర్, టెక్నీషియన్ అధికారులు విజయలక్ష్మి, గాయత్రి, పాలకుర్తి బాగున్నారాయణ (రవిబాబు), మాజీ సొసైటీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాసు, గ్రామ తెదేపా అధ్యక్షులు నున్న సుధాకర్, పుట్టా రాంబాబు, పైణి వీరన్న, పటాని మురళి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక పేర్ల వారి వీధిలో ఉన్న సొసైటీ ఫర్ ఎడ్యుకేషనల్ ఆఫ్ దడెఫ్ అండ్ బ్లైండ్ పాఠశాలలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు బుధవారం దివంగత పక్కి నాగభూషణం పుట్టినరోజు వేడుకలను ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు కిషోర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు పక్కి నాగభూషణం చిన్ననాటి నుండి విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. పక్కి నాగభూషణం సతీమణి పక్కి లక్ష్మీ మాట్లాడుతూ తన భర్త మరణించిన నాటి నుండి ప్రతినెల ఏదో ఒక పాఠశాలలో విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బుజ్జి, మణి, శారద, ఎం మురళీధర్ రావు శ్రీనివాసరావు రాజశేఖర్ పక్కి నాగేశ్వరరావు తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ అప్పలరాజుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ నిరసన



**అమలాపురం, (రాజధాని వార్తలు):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా చేపట్టింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటేద్దు బాబి అధ్యక్షతన అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును నిర్వీర్యం చేసేందుకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ జి (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక (గ్రామీన్) మిషన్ పేరుతో నూతన చట్టాన్ని తీసుకు వచ్చిందని మండిపడ్డారు. పార్లమెంట్‌లో విస్తృత చర్చకు ఆస్కా రం లేకుండా మోడి ప్రభుత్వం అడ్డదారిలో పేరు మార్చి కొత్త పథకం చట్టాన్ని ఆమోదింప చేసుకుందని దుయ్యబట్టారు. దేశంలో సుమారు 12 కోట్ల మందికి నిరుపేదలు ఈ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలాంటి గొప్ప పథకం దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వాలు తీసుకు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తీసుకు వచ్చిందని నేడు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 కోట్ల నిరుపేదల నోటి దగ్గర ముద్ద లేకుండా చేస్తుందని పిసిసి ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కో ఆప్షన్ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల ప్రసాద్, పేరు శర్మ, మెహబూబా షకీలా, జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కా బాబు, ఏలేశ్వరం రాధాకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, అరిగెల శ్రీరామ్ మూర్తి, ఐతాబత్తుల కుమార్ సింగ్, సుగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# శ్రీ అగస్త్య'లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను చిన్నారుల ఆటపాటలతో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. శ్రీ అగస్త్యలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సేవకు, శాంతి, కరుణలకు ప్రతీక క్రీస్తు అని పేర్కొన్నారు. మతం అనేది లోకహితమని, మానవత్వాన్ని, సేవాభావాన్ని నేర్పించి ఆ దారిలో నడిపించే వారు ఆదర్శప్రాయులుగా నిలుస్తారన్నారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఉపాద్యాయ బృందాన్ని శ్రీ అగస్త్య పాఠశాలల కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య పాఠశాలల అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల పల్లవి, ప్రిన్సిపాల్ వి.లక్ష్మి, సీనియర్ ఉద్యోగి అల్లుమల్లు ఏలియా, క్రిస్మస్ వేడుకల నిర్వాహకులు ఏ. పావని, బి.సువర్ణ, పి.సంధ్య, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. వారం రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై స్పష్టత తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కాకినాడ జగన్నాధపురంలోని చర్చ్ స్క్వేర్ పార్కు ఆవరణలో 14, 15, 16, 17, 18 డివిజన్లకు సంబంధించిన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొనగా, ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల నుంచి అధిక సంఖ్యలో ఇల్లు – స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, వంటరి మహిళల పింఛన్లు, రేషన్ కార్డుల్లో పేరు మార్పులు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అర్జీలు అందాయి. అదేవిధంగా దోమల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ నిర్మాణం తదితర అంశాలపై కూడా ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రజల సమక్షంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రజాదర్బార్ నిర్వహించడం ద్వారా కాకినాడ నగరానికి, సిటీ ఎమ్మెల్యేకు మంచి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్సీపీ పి. వెంట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, డీసీపీ కృష్ణారావు, ఏసీపీ శ్రీధర్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సీతారాం, సెక్రటరీ లక్ష్మి, అకౌంటెంట్ రామశాస్త్రి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షల వెల్లువ... మర్యాదపూర్వకంగా కలిసిన నులుకుర్తి



**కాకినాడ, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్య క్షుడిగా వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీపై ఆయనకున్న పట్టు, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చూపుతున్న చొరవను గుర్తించి అధిష్టానం మరోసారి నవీన్‌పై నమ్మకం ఉంచడంతో నియోజకవర్గాల్లోని కీలక నేతలు ఆయనను కలిసి అభినందనలు తెలుపుతున్నారు. బుధవారం కాకినాడలోని శశికాంత్ నగర్ నివాసంలో జ్యోతుల నవీన్‌ను కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో జ్యోతుల కుటుంబానికి ఉన్న ప్రాముఖ్యతను, పార్టీ అభివృద్ధికి నవీన్ చేస్తున్న కృషిని నులుకుర్తి కొనియాడారు. నవీన్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఈ సందర్భంగా నులుకుర్తి ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నవీన్ దిశానిర్దేశం కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తితో పాటు మేకా లక్ష్మణరావు, బూరిగ ఆశీర్వాదం, రాందేవ్ సీతయ్య దొర, కొండా వినాయక్, దమ్ము నూకరాజు తదితర నేతలు పాల్గొని నవీన్‌కు తమ మద్దతును, అభినందనలను తెలియజేశారు.

# రోడ్ నాణ్యతను పరిశీలించిన ప్రభుత్వ విప్ దాట్ల

**తాళ్ళరేవు, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, సుంకరపాలెం పంచాయతీ పరిధిలో ఇటీవలే రెండు కోట్ల డబ్బై ఏడు లక్షలు రూపాయలు నిధులు తో మంజూరు చేసిన రెండు నియోజకవర్గాల ప్రధాన రహదారి ద్వారపూడి యానం 32 కిలో మీటర్ల నుండి 42/9 కిలో మీటర్ల వరకూ మంజూరు అయిన సిమెంట్ రోడ్ మరియు తారు రోడ్ పనులను ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పర్యవేక్షించారు, ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులతో పని నాణ్యత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకట రమణ (బాబి), డిసి ఛైర్మెన్ బాస్కరరాజు, క్లస్టర్ ఇన్ ర్చార్జి మోపూరి వెంకటేశ్వరరావు, జక్కల ప్రసాద్ బాబు, దొరబాబు, పలివెల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan